కథ

# టోటల్ కౌంట్

డా. పేరాల శ్రవణ్‌కుమార్

'ఫలానా క్లినికల్ ల్యాబ్!' ఉదయం ఏడు గంటలు. ఘనీభవించిన విషాదంలా ఉలక్కా పలక్కా ఉలిపికట్టెలా ఓ మూల సోఫాలో కూలబడి ఉన్న ఆనందరావు ముఖంలో ఆనందం మచ్చుకైనా లేదు. పక్కనే అర్ధనిద్రట్లో జోగుతోంది అర్ధాంగి సంతోషి. ఆనందరావు దుఃఖానికి అనేక కారణాలు. ఇప్పటి కారణం మాత్రం ఆ ల్యాబ్ ఓనర్ కమ్ చీఫ్ టెక్నీషియన్ బంగార్రాజు. పొద్దున్నే పచ్చి కాఫీ కూడా తాక్కుండా ఫాస్టింగ్ షుగర్ టెస్ట్ కోసం ఫాస్ట్‌గా వచ్చేసినా వెయిటింగ్‌లో బుర్ర బద్దలవుతోంది. కాఫీ కాస్త లేటైతే చాలు నెలసరి లేటైన పెళ్లికాని పిల్లలా ఆనందరావ్ ఎందుకంత కంగారుపడిపోతాడో సంతోషికెప్పుడూ అర్థం కాదు. ఎందుకంటే ఆమెకి కాఫీ అలవాటే లేదు.


''ఈ బాటిల్‌లో యూరిన్ పట్టి ఆ బల్లమీదెట్టండి'' అంటూ ఆనందరావుకి చిన్న బాటిల్ అందించాడు బంగార్రాజు అసిస్టెంట్ బాలరాజు.

''మీ బాస్ ఎప్పుడొస్తాడు?'' అసహనంగా ఆరోసారి అడిగేడు ఆనందరావు.

''ఒచ్చేత్తారు'' సేమ్ సమాధానం.

దాదాపు ఎనిమిదవుతుండగా హీరోహోండా దిగేడు బంగార్రాజు. స్టైల్‌గా తాళాలు జేబులో వేస్కుని మెట్లెక్కుతున్న బంగార్రాజుని చూశాక మళ్లీ కాఫీ మీద ఆశలు చిగురు తొడిగాయి ఆనందరావులో.

బంగార్రాజు వస్తూనే యధాశక్తి దేవుడి ఫోటోలకి పూజలు చేశాడు. 'కొంప దీసి ఏ బ్లడ్ శాంపిల్లో నైవేద్యం పెట్టడు కదా!' అల్లరిగా అనుకుంది సంతోషి.



పూజానంతరం తన కుషన్ చెయిర్‌లో రిలాక్స్ ఐన బంగార్రాజు ఎదురుగా తన టేబిల్ మీద ఉన్న యూరిన్ శాంపిల్ బాటిల్ చూసి నిప్పుతొక్కిన కోతే అయ్యాడు.

''రేయ్ బాల్రాజూ! ఎవడ్రా దీన్ని నా టేబుల్ మీద పెట్టేడు? ఇదేమన్నా గంగాజలమా? ఇంటిమేట్ సెంటా? టెస్టులు చేస్తాను కదా అని అన్నీ రాసుకుపూసుకు తిరగమంటారా!'' ఆనందరావుకేసి అనుమానంగా చూస్తూ యాష్టపడ్డాడు.

బాల్రాజు గతుక్కుమంటూ ఆ బాటిల్‌ని పేలబోయే బాంబుని పట్టుకున్నట్టు మునివేళ్లతో పట్టుకుంటూ ఆనందరావుకేసి అసహ్యంగా చూసేడు.

''ఏంటి సారూ పరువుతీసే

శారూ! ఆ మూల బల్ల మీద కదా దీన్ని ఎట్టమన్నదీ'' అంటూ వాడు మెత్తగా మందలిస్తుంటే సిగ్గుతో చచ్చిపోయేడు ఆనందరావు.

'నిండా పదారేళ్లు లేవు. వీడు కూడా నన్నునే వాడే! ఓ గవర్నమెంట్ ఆఫీసులో సెక్షన్ హెడ్‌ని. ఆఫ్టాల్ వీడి దగ్గర తలదించుకోడమా!' మయసభలో మానధనుడిలా కాసేపు గింజుకున్నాడు ఆనందరావు.

''రండి సార్. బ్లడ్ శాంపిల్ తీస్తాను'' టకాపీ సవరించుకుంటూ లేచాడు బంగా(రాజు. పెళ్లికూతుర్లా బెరుగ్గా వచ్చి స్టూల్ మీద కూర్చున్నాడు ఆనందరావు. తోడిపెళ్లికూతుర్లా దన్నుగా పక్కనే నిలబడింది సంతోషి.

''పిడికిలి బిగించండి'' ఆర్డరేశాడు బంగా(రాజు.

నరం కోసం నీడిల్‌తో కెలుకుతూ నరకం చూపిస్తున్న బంగా(రాజుని అదే బిగించిన పిడికిలితో ఒక్క గుద్దు గుద్దేయాలనే కోరిక బలవంతంగా అణుచుకుంటూ బాధగా భార్యకేసి చూసేడు.

''బూరెకి కన్నం చేసి నెయ్యి పోసుకు తిన్నంత హాయిగా ఉండదు మరి!'' చురచురా చూస్తూ చురకేసింది సంతోషి. నీడిల్ పొడుపు కన్నా ఆ ఎత్తిపొడుపే మరింత బాధించింది ఆనందరావుని.

''పిడికిలి విప్పండి'' అంటూ స్పిరిట్ కాటన్‌ని నీడిల్‌లో గుచ్చిన చోట అదిమి ఫైల్ మూసేసినట్టు ఆనందరావు మోచేతిని మూసేశాడు బంగా(రాజు.

ఒంట్లో రక్తం అంతా ఎవరో తోడుకెళ్లిపోయినట్టు బాధగా సోఫాలో కూలబడ్డాడు ఆనందరావు. అంతలో ఓ పెద్ద గ్లాసుడు గ్లూకోజ్ వాటర్ తెచ్చిచ్చాడు బంగా(రాజు.

'అన్నిసార్లు నీడిల్‌తో కెలికినందుకు పశ్చాత్తాపం కాబోలు!' అనుకుంటూ గ్లాస్ అందుకుని గటగటా తాగేసి హుందాగా దాన్ని టీపాయ్ మీద పెట్టేసి దర్జాగా లేవబోయేడు ఆనందరావు.

''ఎక్కడికి సార్! ఉండండి. గ్లూకోజ్ వాటర్ ఇచ్చేంగా. ఇప్పుడు మరో టెస్ట్ ఉంది''

''ఏంటదీ!'' అయోమయంగా అడిగేడు ఆనందరావు.

''జీటీటీ!''

''ఏటేటీ!''

''మరి గ్లూకోజ్ వాటర్ మర్యాదకి చేసేననుకున్నారా. భలేటోరే! అరగంటకో సారి మూడుసార్లు రక్తపరీక్ష చెయ్యాలి'' రక్తపిశాచిలా నవ్వేడు బంగా(రాజు.

''మా నాయినే! నేన్నీకేం (ద్రోహం చేశా(నా!'' గుంభనంగా గునిసేడు ఆనందరావు.



''డాక్టరుగారు చెప్పేరు గదా! షుగర్‌కి సంబంధించిన అన్ని టెస్టులూ చెయ్యాలని!'' సన్నగా గొణిగింది సంతోషి, ఆనందరావుని కం(ట్రోల్లో పెడ్తూ.

ఎప్పుడూ తనపై దాష్టీకం చేసే భర్తని ఈ స్థితిలో చూస్తుంటే ఆమెకీ జాలిగానే ఉంది. కానీ అతని మొండితనమే ఈ స్థితికి కారణం. సోఫాలో జారగిలబడి గతంలోకి జ(ర్రుమని జారుకుంది సంతోషి మనసు.

పెళ్లయిన కొత్తలో బొద్దుగా ముద్దుగా ఉన్న ఆనందరావు సంవత్సరాలు గడిచేకొద్దీ మొద్దులా మోపయిపోడం మొదలెట్టాడు. అడ్డంగా పెరగడమే కాక అడ్డగోలుగా వాదించేవాడు కూడా. టైలర్ బట్టలు సరిగా కుట్టలేదంటూ యాగీ చేస్తాడే గానీ మూణ్ణెల్లకోసారి మారిపోతోన్న తన కొలతల గురించి మా(త్రం చెప్పినా పట్టించుకునే వాడు కాదు.

మార్నింగ్ వాక్ చెయ్యమని చెవిలో ఫ్లూట్ కట్టుకుని మరీ పోరింది తను. వింటేనా? 'షూ' కొనాలని కొన్నాళ్లు, అది కరిచిందని కొన్నాళ్లు, మబ్బు పట్టిందని కొన్నాళ్లు, ఎండొచ్చేసిందని కొన్నాళ్లు... ఇలా వంకలు పెట్టి ఎగ్గొట్టేవాడు. స్వీట్ మీద స్వీట్ లాగించడానికి మా(త్రం మొహమాటం లేదు. పైగా ''బజార్లో బొబ్బట్లలో బెల్లం తక్కువేస్తాడు,

## నటిగానే వుండిపోతా!


**గ్లామరస్ స్టార్ ఛార్మికి నటనంటే ఎంతో ఇష్టంట. ఇలా సినిమాల్లో జీవితాంతం నటిస్తూ (ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొనాలనేదే తన ఆశ అంటోంది. ఆమెకి పెళ్లి మీద అంతగా ఇష్టం లేదని కూడా చెబుతోంది. పెళ్లంటే తనకి పెద్ద ఇంటరెస్ట్ లేదు. కనుక నటిగానే ఇలా జీవితాంతం వుండిపోవాలని అనుకుంటోందిట. ఇంత చిన్న వయసులో అంతటి వేదాంతమా అని ఈ మాటలు విన్నవాళ్లకి ఆశ్చర్యం కలక్క మానదు. కానీ క్షణక్షణముల్...జవరాండ్ర చిత్తముల్ అన్నట్టుగా రాబోయే కాలంలో ఛార్మి ఆలోచనలో మార్పు రావచ్చునని కూడా ఎందుకనుకోకూడదు?**

నీకేమో బొబ్బట్లు చెయ్యడం రాదు'' అంటూ సాధింపులు! పాయసంలో పంచదార తక్కువ వేశావని, జీడిపప్పులు మరో వంద గ్రాములేస్తే నీ సొమ్మేం పోయిందని, పండగ పూటా సతాయింపులూ!

గుత్తొంకాయ కూర చేసినప్పుడు నూనెకి కక్కుర్తి పడకూడదట! బూరెలు గట్రా చేసినప్పుడు నెయ్యి గిన్నె ఫుల్లుగా ఉండాలట! అరిసెలు చెయ్యడం, గోంగూర పచ్చడి చెయ్యడంలో అత్తగారి దగ్గర అప్రెంటిస్ చెయ్యాలట! కందిపచ్చడీ పచ్చిపులుసు లాంటి కాంబినేషన్లూ మరిచిపోవాల్సొచ్చిందట పెళ్లయ్యాక! మరి కొలెస్ట్రాల్ మాటేంటి మహానుభావా అంటే మా తాతలు నేతులు తాగలేదా వందేళ్లు బతకలేదా అంటాడు!

ప్రతీ పండక్కీ పిండివంటలు చేస్కోడం ఆచారం అంటాడు గానీ శివరాత్రికో కార్తీకపౌర్ణమికో ఉపవాసం ఉందామనండీ అంటే మాత్రం సైన్స్ వల్లిస్తాడు.

''మనసులో భక్తి ఉండాలి గానీ ఉపవాసం చేస్తే దేవుడు దిగి వచ్చేస్తాట్టోయ్!'' అంటూ తప్పించుకుంటాడు. ఏవిటో ఈ మనిషి. ఎవర్ని మోసం చేద్దామనుకుంటాడో! అని సంతోషి నవ్వుకుంటుంటే, ఆనందరావు మనసుని నిన్నటి ఫ్లాష్ బ్యాక్ సీన్లు ఇంకా గుచ్చుతూనే ఉన్నాయి.




నిన్న సాయంత్రం...

ఆఫీసు నించి వస్తుండగా నీరసం ముంచుకొచ్చింది. మధ్యాహ్నం మూడు గిన్నెల క్యారియర్ భోజనం చేసినా కూడా.

''మహా దాహంగా ఉందోయ్! ఓ గ్లాసుడు మంచి నీళ్లివ్వు'' అన్నాడు భార్యతో.

గ్లాసుడు చెంబుడైంది. చెంబుడు జగ్గుడైంది. అయినా దాహం దాహంగానే ఉంది. దానికితోడు మాటిమాటికీ బాత్రూముకి పరిగెత్తడం.

'అతి దాహం, అతి మూత్రం, అత్యాకలీ... మూడూ కలిపితే! ఆలోచిస్తూనే బుగ్గన వేలుపెట్టుకుని ఆకాశం వేపు చూస్తూ... ఒక్కసారిగా కెవ్వుమంది సంతోషి. ''మీకు షుగరొచ్చేసింది!'' అంటూ.

ఎప్పుడో గతంలో 'యురేకా' అంటూ అరిచిన ఆర్కిమెడీస్‌కీ ఇప్పుడిలా అరిచి గీపెట్టిన సంతోషికీ ఒకటే తేడా! 'ఆ' టైమ్‌లో ఆయన ఒంటిమీద బట్టల్లేవు. ఈవిడకి ఉన్నాయి.

''నాకేదో లాటరీలో కోట్లు తగిలినట్టు ఆ కేకలేంటి మరీనూ!'' చిటపటలాడేడు ఆనందరావు. భర్త రోగం కనిపెట్టిన ఆనందంలో అవేం వినిపించుకోలేదు సంతోషి. శంకున పోస్తే గానీ తీర్థం కాదన్నట్టు డా. శర్మగారికి చూపించుకుంటే మంచిదనిపించి అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు ఆనందరావు.

డా. శర్మగారి క్లినిక్ పానీపూరీ బండిలా, పిజ్జా కార్నర్‌లా పిటపిట లాడిపోతున్న జనాల్తో కిటకిట



జయ్ గురుదేవ్

**ప్రపంచాన్ని ఆశీర్వదించుటకు వైదిక పండితులకు ఆహ్వానము**

**మహర్షి వేద విజ్ఞాన విశ్వ విద్యా పీఠం**

**భారతదేశపు బ్రహ్మస్థానం, కరోంది (జబల్పూర్ దగ్గర), సిహోర జిల్లా, మధ్యప్రదేశ్.**

పరమపూజనీయ మహర్షి మహేష్ యోగివారి దివ్య ఆశీర్వాదములతో భారతదేశపు బ్రహ్మస్థానం (జబల్పూర్ దగ్గర), మధ్యప్రదేశ్ నందు వేదపారాయణం మరియు యజ్ఞ యాగాదులను చేయుటకు మహర్షి సంస్థ 5 వేదములనుండి 5,000 మంది పండితులను నియుక్తి చేసుకొనదలచినది. అర్హతాదారంగా దక్షిణ ఈ క్రింది విధంగా ఉండును. (1) ఏ వేదములోనైన ఘనాపాఠికి రూ. 7,000/- ప్రతి నెల. (2) ఏ వేదములోనైన క్రమాపాఠికి రూ. 6,000/- ప్రతి నెల. (3) ఏ వేదములోనైన సంహితాపాఠికి రూ. 5,000/- ప్రతి నెల. (4) కొన్ని నెలలలో సంహిత పూర్తి చేసుకొనగల పండితులకు రూ. 4,000/- ప్రతి నెల. (5) కర్మకాండలలో అనుభవంవుండి పంచదేవతలలో ఏదైనా ఒక దేవత యజ్ఞ యాగాదులందు నిష్ణాతులకు రూ. 4,500/- ప్రతి నెల. (6) కర్మకాండ, పంచదేవతల యజ్ఞయాగాదులు నేర్చుకొనుచున్న వారికి (బ్రహ్మస్థానంలో పూర్తిచేసుకొను అవకాశం కలదు) రూ. 3,500/- ప్రతీ నెల. ప్రతి ఒక్కరికి ప్రతినెల భోజన, వసతి, వస్త్రములకొరకు రూ. 2000/- దక్షిణ నుండి మినహాయించుకొనబడును. **ఆసక్తి కలవారు తమ పూర్తి వివరములతో ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో జతచేసి క్రింది కేంద్రాలలో ఏదైనా ఒకదానికి పంపగలరు మరియు మరిన్ని వివరములకు క్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు.**

**సంచాలకులు :** కె. రాజశేఖర్, సెల్ : 94404 69905.

**ఉపసంచాలకులు:** (1) అనిల్, మహర్షి వేద పాఠశాల, వాడపల్లి, కొవ్వూరు మండలం, ప॥గో॥ జిల్లా. ఫోన్ : **08813-285438, 53.** సెల్ : **98484 62827.** (2) **పి. రమేష్,** పండిట్ **మధుశర్మ,** మహర్షి యజ్ఞ అనుష్ఠాన కేంద్రం, గోపాలపురం, హన్మకొండ, వరంగల్ జిల్లా. సెల్ : **94406 48112, 93953 65363.** (3) **డా॥ కె.వి. చారి,** పండిట్ **ప్రమీల్ బెహరా,** మహర్షి యజ్ఞ అనుష్ఠాన కేంద్రం, శ్రీ మధనానంద సరస్వతి ఆశ్రమం, రాంపూర్, గజ్వేల్ మండలం, మెదక్ జిల్లా. సెల్ : **98492 63577. 94410 82117.** (4) **శ్రీనివాస్,** మహర్షి యజ్ఞ అనుష్ఠాన కేంద్రం, బొల్లారం, ప్రొద్దుటూరు, కడప జిల్లా. ఫోన్ : **08564-253160.**

లాడిపోతోంది, అక్కడి కష్టమర్లా ఇక్కడి పేషెంట్లూ ఒక బాపతేనేమో అనిపించేలా.

తన నెంబర్ పిలిచేదాకా ఆగలేకపోతున్నాడు ఆనందరావు.

''బాబూ! తొమ్మిదయిపోయింది. కడుపులో ఎలకలు పరిగెడుతున్నాయి. నన్ను కాస్త ముందుగా పంపవోయ్ లోపలకి!'' అని క్లినిక్ బోయ్‌ని అడుక్కున్న ఆనందరావు అతను ఎగాదిగా చూడ్డంతో ఉడుక్కున్నాడు.

'హు! గవర్నమెంటు ఆఫీసర్ని! వీడికి కూడా లోకువైపోయాను' బాధగా అనుకున్నాడు ఆ క్షణంలో.

''ఆకలికే అనుకుంటా! కడుపులో మంట!'' పెళ్లాంతో అన్నాడు ఆనందరావు.

''ఉండదు మరీ! రోజూ పరగడుపునే బెడ్ కాఫీ, టిఫిన్ అయ్యాక మరో కాఫీ. లంచ్ అయ్యాక కిళ్లీ. దాంతో బాటు సిగిరెట్లూ, డిన్నర్ అయ్యాక డిటో, ఇవిగాక అడపాదడపా పార్టీల్లో ఉడతాభక్తిగా సేవించే మందూ మాకూ, నదులన్నీ సముద్రంలో కలిసినట్టు అన్నీ ఆ కడుపులోకేగా చేరేదీ..'' సన్నాయి నొక్కులు నొక్కుతున్న సంతోషి పీక నొక్కెయ్యాలన్నంత కసి రేగింది ఆనందరావుకి. ఎప్పుడూ అంతే! వీక్ పాయింట్ దొరగ్గానే గురి చూసి కొడ్తుంది.

''నీతో చెప్పుకున్నాను చూడూ....చెప్పెట్టి కొట్టుకోవాలి'' కసిగా పళ్లు నూరేడు.

''అలా పళ్లు నూరీకండి. మళ్లీ డెంటిస్ట్ దగ్గరికి పరిగెట్టాలి'' కూల్‌గా వాత పెట్టింది.

ఈ గొడవలో తర్వాతి నెంబర్ పేషెంటూ ఆనందరావుని బైపాస్ చేసి డాక్టర్‌గారి రూంలో దూరిపోవడం, ఆ విషయంగా బాయ్‌తో ఆనందరావు గొడవ పడడం.. అంతలోకే ఆనందరావుకి లోపల్నించి పిలుపు రావడం జరిగిపోయేయి వరుసగా.

''ఊ! చెప్పండి'' ప్రసన్నంగా అన్నాడు డా.శర్మ.

ఆనందరావు తన అనుభూతుల్ని ఏకరువు పెడ్తుంటే శర్మ సానుభూతిగా విన్నాడు.

''జాగర్తగా ఎక్కండి. మొన్ననే కల్కటా నించి తెప్పించేను దాన్ని'' ఆనందరావు వెయ్యింగ్ మెషిన్ మీదెక్కుతుంటే జోక్ చేశాడు శర్మ. నవ్వాపుకోలేకపోయింది నర్సు.

ఆనందరావు సింప్టమ్స్‌ని అతని బరువుతో గుణించి, బద్ధకంతో భాగాహారం చేసి 'ఒబేసిటీ', 'డయాబిటీస్ ప్లస్ 'గాస్ట్రైయిటిస్' అంటూ మూడు నాలుగు డయాగ్నసిస్‌లు చెడామడా పెట్టేసేడు డా.శర్మ.

''ఏం చెయ్యాలంటారూ అయితే!'' భయంగా అడిగేడు ఆనందరావు.

''ఆ బల్లమీద పడుకోండి''

''ఆ బల్లమీద పడుకుంటే తగ్గిపోతుందా! అంత మ్యాజిక్ బల్లా ఇది'' అనుకుంటూ బల్లెక్కేడు ఆనందరావు.

''తల అటు కాదు ఇటు పెట్టండి'' తీరా పడుకున్నాక చెప్పింది సిస్టర్. తన భారీకాయాన్ని బోఫోర్స్ గన్‌లా మరో సైడుకి తిప్పేడు ఆనందరావు.

డా.శర్మ స్టెతస్కోప్‌తో ఆనందరావు చెస్ట్ అంతా టెస్ట్ చేశాడు. బొజ్జని చపాతీ పిండిలా పిసికేడు. ఏదో జోకేశాడు. సిస్టర్ కిస్సుమని నవ్వింది.

''బొజ్జ బానే పెంచారు! లోపల పార్టులేం ఉన్నాయో కూడా తెలీడం లేదు. ఇలా ఐతే ఎలా గండీ!'' మెత్తగా మందలించేడు డా.శర్మ.

అదే అదనుగా అందుకుంది సంతోషి. ఆ బొజ్జ వెనుక కథ, తను పడుతున్న వ్యథ, ఆనందరావుకి ఆరోగ్యం పట్ల ఉన్న అశ్రద్ధ, అన్నీ పూసగుచ్చినట్టు వివరించింది. మర్డర్ కేసులో ముద్దాయిలా మొహం పెట్టేడు ఆనందరావు, అన్నీ చెప్పేస్తావా అన్నట్టు పెళ్లాంకేసి చూస్తూ.

అంతా విన్న డా.శర్మ చూపుడువేలితో ఆనందరావు బొజ్జలో సూటిగా పొడుస్తూ అన్నాడు. ''ఇది! ఇది తగ్గితే గానీ ఏదీ తగ్గదు. ఇందులోనే ఉన్నాయ్ జబ్బులన్నీ'' అంటూ సిస్టర్‌కేసి భావయుక్తంగా ఓ చూపు విసిరేడు. జవాబుగా ఆమె ర్యాక్ లోంచి ఓ మాత్రల సీసా లాంటిది తీసి అందించింది.

''ఇవిగో... ఈ ముప్పై మాత్రలూ రెగ్యులర్‌గా వాడితే చాలు. భలే తగ్గిపోతారు. జపాన్ నుంచి తెప్పించా వీటిని'' బాటిల్ ఆనందరావుకిస్తూ అన్నాడు.

అప్పటిదాకా కళావిహీనంగా ఉన్న ఆనందరావు ముఖం రంగుల మతాబులా వెలిగిపోయింది. 'డైటింగ్ అన్లేదు. వాకింగ్ ఊసే లేదు. ఎక్సర్‌సైజుల మాటే లేదు. యోగాసనాల నోరు తిరగని పేర్లు లేవు. అబ్బ! ఎంత మంచి డాక్టరో! ''జస్ట్ మాత్రలు వాడితే సరిపోతుందా డాక్టర్! భోజనం ముందా? తర్వాతా? ఎప్పుడు మింగమంటారు?'' అతిగా ఎక్సైట్ ఐపోతూ అడిగేశాడు ఆనందరావు మహా

## ఉంగరాల ఐశ్వర్యం

**అభిషేక్-ఐశ్వర్యల పెళ్లికి ఎన్నెన్ని పూజలు పునస్కారాలు జరుగుతున్నాయో జనాలంతా చూస్తూనే వున్నారు. జాతకాల దోషాల దృష్ట్యా ఆ దోషాల నివారణ కోసం వాళ్లు ఆచరించని మార్గాలంటూ లేవేమోననిపిస్తోంది. అందులో భాగంగానే ఐశ్వర్య చేతి వేళ్ల నిండా ఉంగరాలు దర్శనమిస్తున్నాయిట ఆమె సన్నిహితులకు. వీటిలో ఒకో ఉంగరమూ ఒక్కో దోషాన్ని నివారించి శుభాన్ని కలిగించేవిగా చెబుతున్నాయి. వీటిని అమితాబ్ బచ్చన్‌గారే తన కాబోయే కోడలికి ధరించమని ఇచ్చినట్టు కూడా చెవులు కొరుక్కుంటున్నారు. ప్చ్! ఎవరి నమ్మకం వారిది!**



దానందరావులాగా ఫీలవుతూ.

''మింగమంటే చాలు. ఎప్పుడంటే అప్పుడే రెడీ!'' మరోసారి తనివితీరా ఆనందరావు బొజ్జలో పొడిచేడు డా.శర్మ.

''ఇవి మింగే మాత్రలు కావు. బైదివే! మీరుండేది ఏ ఫ్లోర్‌లోనమ్మా!'' సంతోషిని అడిగేడు శర్మ గారు.

''సెకండ్ ఫ్లోర్ డాక్టర్ గారూ!'' వినయంగా అంది సంతోషి.

''ఇకనేం! దివ్యంగా పనిచేస్తాయి నా మాత్రలు. మీరు మీ సెకండ్ ఫ్లోర్ బాల్కనీలో నుంచుని ఈ సీసాలో ఉన్న ముప్పై సీసం గోళీలూ గ్రౌండ్ ఫ్లోర్‌లో పడేలా సీసాని తలకిందులుగా విదిలిస్తారు. అప్పుడు మీ వారు మెట్లన్నీ దిగి కిందకి వెళ్లి ఒక్కొక్క గోలీ ఏరి తెచ్చి బాల్కనీలో ఉన్న మీ చేతికిస్తారు. ఒక్కసారి ఒక్క గోలీనే తెచ్చివ్వాలి. అదీ కండిషన్.'' చిటికేస్తూ చిలిపిగా నవ్వేడు డా.శర్మ.

''అంటే! రోజుకి ముప్పైసార్లు రెండు ఫ్లోర్లూ ఎక్కి దిగాలా?'' దగా పడ్డ తమ్ముళ్లా దిగులు పడిపోతూ దిగాలుగా అడిగేడు ఆనందరావు.

''ఎగ్జాక్ట్లీ! బ్రెయిన్‌లో ఇంకా కొవ్వు చేరినట్టు లేదు. షార్ప్‌గానే పనిచేస్తోంది'' అని కితాబిస్తూ..''ఫలానా క్లినికల్ ల్యాబ్‌లో ఈ టెస్టులు చేయించండి'' అంటూ రాసిచ్చేడు.

''ఏ టెస్టులు డాక్టర్!'' అత్తగారి ముందు కొత్తకోడలులా వినయంగా అడిగాడు ఆనందరావు.

''టోటల్ కౌంట్ అనీ...'' ఏదో వివరించబోయేడు డా.శర్మ.

''అది పేకాట్లో కదా..'' అనేసి నాలిక్కరుచుకున్నాడు వెంటనే ఆనందరావు.

''ఓహో! అందులోనూ ప్రవేశం ఉందా! ఇది అది కాదులెండి. రక్తంలో ఉన్న ఎర్రకణాల సంఖ్యని టోటల్ కౌంట్ అంటారు'' కాస్త సీరియస్ అవుతూ అన్నాడు డా.శర్మ.

''ఈ యస్సార్ కూడా చేయించాలి'' సంతోషి కేసి చూస్తూ అన్నాడు డా.శర్మ.

''ఎస్సార్!'' భర్తని వాగనీయకుండా తనే అందుకుంది సంతోషి.

''ఇంకా కొన్ని షుగర్ టెస్టులు కూడా రాశాను కన్ఫర్మేషన్ కోసం. ఆ రిపోర్టులు చూశాక మందులు రాస్తాను'' అంటూ బిజినెస్ తరహా నవ్వు నవ్వేసి బిజీ అయిపోయాడు శర్మ.

''రిపోర్టుల కోసం ఈవెనింగ్ రండి!'' అన్న బంగార్రాజు బొంగురు వాయిస్ ఆనందరావుని ఫ్లాష్ బ్యాక్ లోంచి వర్తమానంలోకి ఈడ్చుకొచ్చింది.

★★★

రోజులాగా ఆ రోజు మధ్యాహ్నం ఆఫీసులో నిద్రపట్టలేదు ఆనందరావుకు. 'రేపట్నించీ స్ట్రిక్ట్‌గా డైటింగూ, స్పీడుగా వాకింగ్, ఎర్లీగా రైజింగూ చెయ్యాలని' రోజూ అనుకుంటూనే ఉన్నాను. అంతలోనే షుగరొచ్చేసిందా! ఇప్పుడు అవీ తప్పవు. షుగరు పేషెంట్ అనే ముద్ర తప్పదు' బాధగా నవ్వుకున్నాడు ఆనందరావు.

ఆత్రం పట్టలేక ఆఫీసు నుంచే ల్యాబ్‌కి ఫోన్ చేసి రిజల్ట్ అడిగేడు.

''అబ్బ! ఆశ! ఫోన్లో చెప్పేస్తే నా బిల్లు ఎగ్గొట్టెయ్యరూ! వచ్చి డబ్బు కట్టి రిపోర్టు తీస్కెళ్లండి!'' బంగార్రాజు ఖరాఖండీగా చెప్పేశాడు.

భారంగా ఇంటికి చేరి సంతోషి ఇచ్చిన షుగర్‌లెస్ టీని గరళకంఠుడిలా సేవించి ల్యాబ్ కెళ్లేందుకు బైక్ స్టార్ట్ చేశాడు ఆనందరావు.

''నడిచి వెళ్లకూడదూ! పెట్రోల్ ఆదా, షుగరూ కంట్రోల్‌లో ఉంటుంది!'' దీర్ఘం తీసింది సంతోషి.

మామూలుగానే అయితే ఏమనేవాడో గానీ ఇవాళ మాత్రం 'రైటేనోయ్!' అనేసి కాళ్లు బాదుకుంటూ ల్యాబ్ దారి పట్టేడు ఆనందరావు.

బంగార్రాజు ఇచ్చిన బిల్లు గుండెల్ని ఝుల్లుమనిపించింది. అంత ఉందో లేదో సుమీ అని గొణుక్కుంటూ పర్సు, షర్ట్ జేబులు, ప్యాంట్ జేబులు, అన్నీ గాలించి చూస్తే 'అమ్మయ్య. పరువు నిలబడింది' టోటల్‌గా ఎనిమిది వందలా తొంభై ఆరు రూపాయలూ ఉన్నాయి. 'టోటల్‌కౌంట్' అన్నారు డాక్టరు గారు. ఇదే కాబోలు? వలవలా నవ్వుకుంటూ బిల్లు చెల్లించేడు. తీరా రిపోర్ట్ చూస్తే ఏమీ అర్థం కాలేదు. బంగార్రాజునే అడిగేడు 'దీని భావమేమి బంగార్రాజా' అని!

''ప్రస్తుతానికి అన్ని రిపోర్టులూ నార్మల్‌గానే ఉన్నాయి సార్. షుగరూ గిగరూ ఏమీ లేదు. ఇకనించైనా కాస్త.. అమ్మగారు చెప్పినట్టు జాగింగూ, డైటింగూ చెయ్యాలి మరి'' బంగార్రాజు యధాశక్తి క్లాసు పీకేడు.

''ఓకే! అలాగే! తప్పకుండా!'' అని భరోసా ఇస్తూ, జబ్బు లేదని తెలుసుకోవడంలో ఇంత ఆనందం ఉందా అని ఆశ్చర్యపోతూ, బజ్జీల బండి దగ్గర మరి ఆగకుండా ఆనందాల మబ్బుల్లో తేల్తున్నట్టు నడుస్తూ ఇంటికి చేరుకున్నాడు ఆనందరావు.

☆

## ప్రియాంకా డబుల్ రోల్

**ప్రియాంకా చోప్రా తొలిసారిగా ద్విపాత్రాభినయం చేస్తోంది. కరీనా కపూర్ ఈ సినిమా చేయనని తిరస్కరిస్తే అమాంత ప్రియాంకా ఓకే అనేసిందిట. 'లవ్‌స్టోరీ 2050' అనే టైటిల్ గల ఈ సినిమాలో రెండు పాత్రల్ని పోషించడం ద్వారా తన కెరీర్ మలుపు తిరుగుతుందని భావిస్తోంది ప్రియాంకా.**

